దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 24 | సంచిక : 15 | ది. 11-3-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# అధికారులు, ఉద్యోగుల తీరుపై ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు

- వర్క్ ఫ్రం హెూంపై సర్వే నివేదిక ఆధారంగా నూతన పాలసీ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో సమీక్ష
- ప్రతివారం నాలుగు శాఖల చొప్పున 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ స్టడీ





**అమరావతి,మార్చి 10 (వార్తాప్రభ) :** ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలుచేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని ఆదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు.

**మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలు..** ఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవ ర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.

**చెత్త సేకరణ..** అదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమం త్రికి అధికారులు తెలిపారు.

**రెవెన్యూ సేవలు..**

రెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.

**భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి..** దేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని....క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని.... వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

**వర్క్ ఫ్రం హెూంపై సర్వే..** రాష్ట్రంలో వర్క్ ఫ్రం హెూంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హెూంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హెూంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హెూం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హెూం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హెూం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు.

# రేవంత్ కేబినెట్ లోకి విజయశాంతి..?



**హైదరాబాద్,మార్చి 10 (వార్తాప్రభ) :** తెలుగు సినీ పరిశ్రమలో లేడీ అమితాబ్ గా ఓ వెలుగు వెలిగిన విజయశాంతి, తెలంగాణ రాజకీయాలలో ఫైర్ బ్రాండ్ నాయకురాలిగా గుర్తింపు పొందారు. అటువంటి విజయశాంతికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలను పార్టీ అధిష్ఠానం నిర్ణయం దిగ్భ్రమకు గురి చేసిందనడంలో సందేహం లేదు. సరిగ్గా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీని వీడి కాంగ్రెస్ గూటికి చేరిన విజయశాంతి ఆ ఎన్నికలలో కానీ, ఆ తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో కానీ విజయశాంతి రాష్ట్ర కాంగ్రెస్ తరఫున పెద్దగా ప్రచారం చేసిన దాఖలాలు లేవు. సరే ఆ సంగతి పక్కన పెడితే ఇప్పుడు ఆమెకు కాంగ్రెస్ హై కమాండ్ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడంలోనూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రమేయం లేదు. అసలు రాష్ట్ర పార్టీ నాయకత్వం నుంచి ఆమె పేరును ఎవరూ సిఫారసు కూడా చేయలేదు. ఆమె గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీని వీడి కాంగ్రెస్ గూటికి చేరిన సందర్భంలో అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ ఠాక్రే అప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు విజయశాంతికి ఎమ్మెల్సీ టికెట్ దక్కిందన్న చర్చ కాంగ్రెస్ వర్గాలలో జోరుగా సాగుతోంది. సరే మొత్తం మీద రాష్ట్ర కాంగ్రెస్ నేతల సిఫారసు లేకుండా, అసలిక్కడి నేతలతో సంబంధం లేకుండా విజయశాంతి పేరును నేరుగా అధిష్ఠానమే ఖరారు చేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర కాంగ్రెస్ లో ఓ కొత్త చర్చకు తెరలేచింది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత జరగనున్న రేవంత్ కేబినెట్ విస్తరణలో విజయశాంతికి బెర్త్ కన్ఫర్మ్ అంటూ రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. ఇందుకు కారణంగా వారు.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు దీటుగా బదులిచ్చే నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ లో చాలా తక్కువగా ఉన్నారనీ, మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ పై కేటీఆర్, హరీష్ ల విమర్శలకు దీటుగా బదులిస్తున్న దాఖలాలు లేవనీ అంటున్నారు. ఈ పరిస్థితుల్లో త్వరలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా పొలిటికల్ గా యాక్టివ్ అవుతారన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో కేబినెట్ లో విజయశాంతి వంటి ఫైర్ బ్రాండ్ లీడర్ అవసరమని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నదని చెబుతున్నారు.

# నామినేటెడ్ లిస్టు సిద్ధం..

- కూటమి నాయకులకు, కార్యకర్తలకు చంద్రబాబు, లోకేష్ గుడ్ న్యూస్



**అమరావతి,మార్చి 10 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి ప్రభుత్వంలో సందడి నెలకొంది. వరుసగా ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టుల ప్రకటనతో నాయకుల్లో ఒక రకమైన సందడి కనిపిస్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ జరిగింది. కూటమిలో పెద్ద పార్టీగా ఉన్న తెలుగుదేశానికి ఎక్కువ పోస్టులు దక్కాయి. జనసేనకు సైతం ప్రాధాన్యం లభించింది. బిజెపికి సైతం పదవులు ఇచ్చారు. అయితే మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తి చేయనున్నారు. ఇప్పటికే పార్టీ హై కమాండ్ నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చాయి. సీఎం చంద్రబాబు ఇదివరకే ప్రకటన చేశారు. ఇప్పుడు పార్టీ శ్రేణులకు యువనేత, మంత్రి నారా లోకేష్ ఇదే తరహా సంకేతాలు పంపారు.

**సభ్యత్వాల రికార్డ్..** తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాల నమోదు పూర్తిచేసుకుంది. దీని వెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఉంది. ఆయన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. దీంతో చాలామంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వం పూర్తి చేశారు. అయితే ఈ ఉత్సాహంతో ఉన్న టిడిపి శ్రేణులకు శుభవార్త చెప్పారు మంత్రి నారా లోకేష్. ఈ నెలాఖరుకు మొత్తం నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. దీంతో పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన సందడి కనిపిస్తోంది.

**రెండు విడతల్లో భర్తీ..** ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టుల జాబితాలను వెల్లడించారు. దాదాపు 100 కార్పొరేషన్లకు సంబంధించి కార్యవర్గాలను ప్రకటించారు. మరి కొన్ని కార్పొరేషన్ల పదవుల విషయంలో కసరత్తు చేస్తున్నారు. మధ్యలో ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం, ఇతరత్రా అంశాలు తెరపైకి రావడంతో నామినేటెడ్ పోస్టుల ప్రకటన ఆలస్యం అవుతూ వస్తోంది. అయితే ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో విజయంతో పార్టీ దూకుడు మీద ఉంది. అదే ఉత్సాహంతో ఈనెల 20న జరగనున్న 5 ఎమ్మెల్సీ సీట్లను కూటమి కైవసం చేసుకొనుంది. ఈ నెలాఖరుకు పూర్తిస్థాయిలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసి కూటమి పట్ల సానుకూలత కొనసాగేలా చూడాలని చంద్రబాబు భావిస్తున్నారట. వేలల్లో పదవులు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, దేవాలయ ట్రస్ట్ బోర్డు కమిటీలు, ఇతరత్రా నామినేటెడ్ పదవుల నియామకం పూర్తి చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అయితే ఇప్పటికే తెలుగుదేశం పార్టీ పరంగా నేతల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నాయకులు తమ సీనియారిటీని, తాము ఆశిస్తున్న పదవుల విషయంలో దరఖాస్తులు చేసుకున్నారు. తాజాగా నారా లోకేష్ ప్రకటనతో ఆశావహుల్లో ఒక రకమైన ఆశలు ప్రారంభం అయ్యాయి. మరి ఎన్ని పదవులు ఇస్తారో చూడాలి.

# ఎం.ఎల్.సీ.స్థానానికి నలుగురు కూటమి అభ్యర్థులు నామినేషన్ దాఖలు









**అమరావతి,మార్చి 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటించబడిన ఐదు శాసన మండలి సభ్యుల (ఎం.ఎల్. సీ.) ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీ కి చెందిన ముగ్గురు అభ్యర్థులు మరియు బీజేపీ కి చెందిన ఒక అభ్యర్థి నేడు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీ కి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజేపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి మరియు రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్చేదము ప్రకారం ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజేపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# ఏ.ఐ.వై.ఎం. ఏపీ సెక్రటరీ జనరల్ గా దొడ్డాక ఆంజనేయ మూర్తి..





**తిరుపతి, మార్చి 10 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహాసభ (ఏఐవైఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా దొడ్డాక ఆంజనేయ మూర్తి యాదవును నియమిస్తూ అఖిల భారత యాదవ మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సోంప్రకాష్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఉన్నత విద్యావేత్త అయిన ఆంజనేయ మూర్తి గత మూడు దశాబ్దాలుగా అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు గానే కాక అఖిల భారత యాదవ మహాసభలో జనరల్ సెక్రెటరీగా ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యునిగా అనేక క్రియాశీలకమైన బాధ్యత నిర్వహించారని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాల్లో అనేక సందర్భాలలో అఖిల భారత యాదవ మహాసభ ఒత్తిడికి గురైనప్పుడు అండగా చాకచక్యంతో తన పరిధిలో విధులను నిర్వహించారని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సోంప్రకాష్ యాదవ్ ఆంజనేయ మూర్తి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. మునిస్వామి యాదవ్, రాష్ట్ర నాయకులు ఆవుల వీరశేఖర్ యాదవ్, శేషపాణి యాదవ్, పల్లా రాజేశ్వరరావు యాదవ్, దత్తాత్రేయ యాదవ్ తదితరులు పాల్గొని ఆంజనేయ మూర్తి యాదవ్ ను అభినందించారు. గత మూడు దశాబ్దాలుగా తన సేవలను గుర్తించి అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా నియమించిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సోంప్రకాష్ యాదవ్ కు మరియు ప్రతిపాదన చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ కు మరియు తనను అభినందించిన రాష్ట్ర నాయకులకు మూర్తి ధన్యవాదాలు తెలిపారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సోంప్రకాష్ యాదవ్ సృష్టించిన అఖిల భారత యాదవ మహాసభ "యాదవాభ్యుదయం"ను గ్రామ గ్రామానికి వెళ్లే విధంగా యాదవ జాతి సామాజిక, విద్యాపరంగా ఉద్యోగ, వ్యాపార, రాజకీయ పరంగా చైతన్యవంతమయ్యేందుకు రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరి యాదవ్ పర్యవేక్షణలో రాష్ట్ర నాయకుల సహకారంతో శక్తి మేర కృషి చేస్తానని మూర్తి యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఆమనగంటి సేవలు చిరస్మరణీయం

- ఆమన గంటి పోరాట పటిమ స్ఫూర్తి దాయకం
- ఆమనగంటి శ్రీరాములు 14వ జయంతి సభలో ఎన్ జీ ఓ నేతలు కేవీ శివారెడ్డి, ఎ. విద్యాసాగర్



**విజయవాడ ,మార్చి 10 (వార్తాప్రభ) :** ఏపీ ఎన్జీవో సంఘ వ్యవస్థాపక సభ్యునిగా, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడిగా చైర్మన్ గా, శాసనసభ్యునిగా ఆమనగంటి శ్రీరాములు అందించిన సేవల ద్వారా ఉద్యోగుల హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయుడు నిలుస్తారని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శ్రీరాములు చూపిన పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ కె.వి. శివారెడ్డి అన్నారు. విజయవాడ గాంధీనగర్ లోని ఎన్జీవో హెూంలో ఆమనగంటి శ్రీరాములు 14వ జయంతిని పురస్కరించుకొని సోమవారం జరిగిన సమావేశంలో ఎన్ జి జి ఓ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి శివారెడ్డి మాట్లాడుతూ ఆమనగంటి శ్రీరాములు మరణించి 40 సంవత్సరాలు గడిచినప్పటికీ ఎన్జీజీవో సంఘం లోని ఏ సభ్యుడు ఆయన సేవలు మర్చిపోయిన సందర్భం లేదన్నారు. ఆమనగంటి శ్రీరాములు ఎన్జీజీఓ సంఘానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలు గుర్తు చేసుకున్నారు. ఎన్జీజీఓసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ ఆమనగంటి శ్రీరాములు 1956 నుండి 1959 వరకు ఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1959 నుంచి 1970 వరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. భారతదేశం అంతా పర్యటించి ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనే సంస్థ అవసరాన్ని గుర్తించి, ఆ సంస్థకు వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఆమనగంటి శ్రీరాముని చేసిన పోరాటం ఫలితం గా ప్రభుత్వం నుండి సాధించుకున్న ఎన్నో హక్కులను సౌకర్యాలను నేడు ఉద్యోగులు పొందుతున్నారని అన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎన్జీవో సంఘంలో తాలూకా యూనిట్ నుంచి జిల్లా మరియు రాష్ట్ర కార్యాలయం వరకు ఆయన జయంతి సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ జయంతి సభలలో ఎన్జీ జీవో సంఘానికి దశాబ్దాలుగా విశిష్ట సేవలందించి పదవి విరమణ చేసిన నాయకులకు అన్ని జిల్లాల్లో సన్మానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్జీవో సంఘానికి విశిష్ట సేవలందించి దాదాపు 25 సంవత్సరాల పాటు ఎన్జీవో సంఘంలో కృష్ణా జిల్లాలో కార్యదర్శిగా పనిచేసే పదవి విరమణ చేసి, నేడు పె న్షనర్స్ అసోసియేషన్ కి జిల్లా అధ్యక్షులుగా ఉన్న దాలినాయుడు ను రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కె. దాలినాయుడు మాట్లాడుతూ అమనగంటి శ్రీరాములు వంటి అరుదైన వ్యక్తితో కలిసి పని చేసే అదృష్టం రావటం ఎంతో సంతోషదాయకమని, ఎన్జీజీఓను అతిపెద్ద పోరాట సంస్థగా, ఉద్యోగులందరిలోకి తీసుకువెళ్లి మహా సంస్థగా నిలిపిన ఘనత ఆమనగంటి శ్రీరాములుకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో ఎన్ జి జి ఒ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.జగదీశ్వరరావు వి. దస్తగిరి రెడ్డి రంగారావు జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ నగర అధ్యక్ష కార్యదర్శులు సి వి ఆర్ ప్రసాద్ నజీరుద్దీన్ ఇతర సభ్యులు మరియు వివిధ శాఖల ఉద్యోగసంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆర్థిక భద్రత నిచ్చేది సీఎం సహాయనిధి





**కుత్బుల్లాపూర్ మార్చి 10 (వార్తాప్రభ) :** చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరై 21 లక్షల 46 వేల రూపాయల విలువగల 57 సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భద్రతను ఇస్తుందన్నారు. ఆర్థికంగా సతమతమైతున్న నిరుపేదలకు కాస్త ఉపశమనం కల్పించేందుకు సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, అర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సంపత్ గౌడ్, తెలంగాణ సాయి, యేసు, సుధాకర్, నదీమ్ రాయ్, దుర్గా రావు, మహిళ నాయకురాలు సంధ్య మరియు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అచంచలమైన నిబద్ధత, అవిశ్రాంతమైన ఆఫీసరుకు వీడ్కోలు!!

**న్యాయం కోసం పరితపించిన అధికారి కళ్ళు చెమ్మగిల్లినయ్ సార్ విధినిర్వహణ 'కమిషనరేట్'కే ఆదర్శం**

**పనితీరును ప్రశంసిస్తూ జీప్ లాగుతూ సెల్యూట్ చేసిన అధికారులు**





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** అచంచలమైన నిబద్ధత, అవిశ్రాంతమైన ఆఫీసరుకు వీడ్కోలు పలికారు రామగుండం కమిషనరేట్ పోలీసు ఉన్నతాధికారులు అధికారులు సిబ్బంది. రామగుండం సిపిగా బాధ్యతలు నిర్వర్తించి సిఐడి ఐజిగా ప్రమోషన్ తో హైదరాబాద్ కు వెళుతున్న ఎం శ్రీనివాస్ కు ఘనంగా ఫేర్వెల్ ఇచ్చారు. పోలీస్ కమాండర్ జీ పై ఊరేగిస్తూ తాడును లాగి సెల్యూట్ చేశారు. న్యాయం కోసం పరితపించిన అధికారి కళ్ళు చెమ్మగిల్లినయ్ వీడ్కోలు సందర్భంగా. రామగుండం పోలీస్ కమిషనరేట్ కి ఆదర్శంగా నిలిచిన సార్ విధి నిర్వహణ తమకు ఆదర్శప్రాయమని మెజారిటీ పోలీసు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సాధారణ పౌరులకు న్యాయాన్ని చేరువచేసిన గొప్ప పోలీస్ అధికారి ప్రమోషన్ తో వెళ్లడం బాధాకరమైనప్పటికీ ప్రజాసేవయే పోలీసు లక్ష్యమని చెప్పిన సార్ మాటలు తమను రిటైర్డ్ అయ్యేవరకు స్ఫూర్తితో నింపుతాయని చప్పట్లతో శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేద పేదలకు గొప్ప వరం సీఎం రిలీఫ్ ఫండ్.

**శాసనసభ్యులు ఆరికపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,మార్చి 10 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ కి చెందిన మాలకొండయ్య కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ గకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి,గురు చరణ్ దూబె,చంద్రిక ప్రసాద్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మానసిక దివ్యాంగల పిల్లల మానసిక వికాసం...

- సమగ్ర అభివృద్ధి కొరకు - విహార యాత్రలు
- "అనురాగ్" డాక్టర్. రామ్











**కాప్రా,మార్చి 10: (వార్తాప్రభ ప్రతినిధి)** అనురాగ్ దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థి, విద్యార్థినిలు విహార యాత్రలో భాగంగా (పిక్నిక్ కు ) సోమవారం ఉదయం. 9-30 ని. లకు ప్రైయివేటు బస్సు నందు సమ్మర్ గ్రీన్ రిసార్ట్, తూముకుంట కు బయలు వెళ్ళారు. ఈ కార్యక్రమములో భాగంగా ముందుగా అందరికి స్వాగతము పలుకుతూ వివిధ సౌకర్యాలను రిసార్ట్ మేనేజర్ వివరించి కూల్ డ్రింక్ ను అంద చేయడమైనది. తరువాత పిల్లలను బ్యాచ్ లాగా విభజించారు. తరువాత అందరు ఆట పాటలతో నిమగ్నమైనారు. అందరూ పిల్లలు మేరీ రౌండ్, టెన్ని కోయట్, హార్స్ రైడింగ్ మరియు రేన్ డాన్స్ మరియు ఇతర వాటర్ స్లయిడింగ్, అడ్వెంచర్, ఇన్ డోర్ మరియు ఔట్డోర్ ఆక్టివిటీస్ అయిన ఫుట్బాల్, బంగి జంప్, బుల్ రైడ్ మరియు వీడియూ గేమ్స్ నందు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. అనంతరము మధ్యాహ్నము పిల్లలందరికీ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనమును అందరూ సంతోషముగా మాట్లాడుతూ సంజ్ఞ లు చేస్తూ ఎంజాయ్ చేసారు. అనంతరం ప్లే ఆక్టివిటీస్ విభాగములో అందరూ 3 గ.ల వరకు గడిపి, సాయంత్రము ఏర్పాటు చేసిన స్నాక్స్, ఐస్ క్రీం ను తీసుకొని తిరుగు ప్రయాణమునకు అనేక తీపి గుర్తులతో బయలు వెళ్ళారు. ఇటువంటి విహార యాత్రల వలన మానసిక దివ్యాంగులలో చక్కని ప్రశాంత మైన వాతావరణము వలన పరస్పరము మాట్లాడుకొనే దాని వలన, స్నేహాలను పెంచుకొనే అవకాశము కలుగును. సోషల్ ఇంటరాక్షన్ వలన వీరిలో సోషల్ స్కిల్స్ పెరిగి పిల్లల అభివృద్ధికి అవకాశాలు కలుగును అని "అనురాగ్"డా.రామ్ తెలిపారు. ఔట్డోర్ ఆటల వలన శారీరిక శ్రమ కలిగి మొత్తం ఆరోగ్యానికి మరియు మానసిక స్థితి ని మెరుగు పరుస్తాయి అని అన్నారు . దీనివలన ఆందోళన స్థాయిలు తగ్గుతాయన్నారు.ఆరు బయట వున్న దృశ్యాలు, వాసనలు, శబ్దాలు ఇంద్రియాలను ప్రేరేపించి సెన్సరీ ఇంటెగ్రేషన్ కు కారణమగునని,. వీటి వలన సంతోషము, ఆనంద భావనను కలిగి, ఆత్మ గౌరవము మరియు సాఫల్య భావమును పెంపొందిచబడునన్నారు. వీటి వలన టీం వర్క్, నిర్మాణాత్మక ఆటల వలన భద్రత, జట్టు కృషి వంటి బాధ్యతలు ను గురించి తెలుసుకొంటారన్నారు. వీటి వలన కుటుంబాలు మరియు సంరక్షకులు పిల్లలతో బంధాన్ని ఏర్పరుస్థాయని,. మంచి కమ్యూనికేషన్ లు నెలకొల్పి భద్రత భావమును కలిగించునన్నారు. ఒత్తిడి నుండి తగ్గిచి పిల్లలతో బందాలను ఏర్పరచుకొని విరామముగా మనస్సును రీఛార్జి అయ్యేదానికి ఉపయోగ పడునని, క్రొత్త వాతావరణము మరియు క్రొత్త వ్యక్తుల మధ్య మసలడము వలన వ్యక్తిత్వ స్వాతంత్రయానికి ఒక శక్తి వంత సాధనంగా పని చేయునని తెలిపారు. మానసిక దివ్యాంగుల పిల్లల శ్రేయస్సును ప్రోత్సహిద్దాం. వీరి యొక్క హెూలిస్టిక్ డెవలప్మెంట్ యందు భాగమయి వీరికి మరిన్ని అవకాశాలు కల్పిద్దామన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం!!

- ప్రతి ఆడబిడ్డ వివాహానికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్
- రామగుండం అభివృద్ధికి పటిష్టమైన చర్యలు
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి తహశీల్దార్ కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు సుమారు 40 లక్షల 41 వేల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ....ప్రతి ఆడబిడ్డ వివాహానికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఒక లక్ష ఒక వెయ్యి 16 రూపాయలు అందజేయడం ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న బాధ్యత తెలియజేస్తున్నదని అన్నారు. రామగుండం అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు ఆ దిశగా అందరూ సహకారం అందించాలి అని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

# ఆటోవాలాలను ముందు చక్రమై నడిపించనున్న వి.హెచ్.ఆర్.!!

- నిస్వార్థ సేవలు ఫౌండేషన్ కార్యక్రమాలు
- పెద్ద దిక్కున కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం
- ఆటో కార్మికుల బతుకులు ఆగం కానివ్వమని హరీష్ రెడ్డి హామీ
- గోదావరిఖని ఆటో కార్మిక సేవా సమితి ఆవిర్భావం





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఉపాధి కరువై, కనీసం వంద రూపాయల ఆదాయం కూడా కష్టమవుతున్న నేటి తరుణంలో ఆటోవాలాలను ముందు చక్రమై నడిపించనున్నది వి.హెచ్.ఆర్. ఫౌండేషన్. ఈ సందర్భంగా ఆటో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా గోదావరిఖని ఆటో కార్మిక సేవా సమితి ఆవిర్భవించినది. ఆ యొక్క సంక్షేమ సమితికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు చైర్మన్ అండ్ డైరెక్టర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఆగమైన ఆటోవాలాల బతుకులు ఇకముందు ఆగం కానివ్వమని హామీ ఇచ్చారు. పెద్దదిక్కైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. నిస్వార్ధంగా ఫౌండేషన్ సేవలు ఇకముందు సాహిత్యం కొనసాగుతాయని సంస్థ బాధ్యులు తెలియజేశారు. ఆటో కార్మిక సేవా సమితి గౌరవ అధ్యక్షులుగా విహెచ్ఆర్ ఫౌండేషన్ సిఎండి హరీష్ రెడ్డి, అధ్యక్షులుగా కడార్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఎలకలపల్లి అంజయ్య, ముఖ్య సలహాదారుగా జాహిద్ పాషా, పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు నీలారపు రవి, కుమార్ అన్ను ,చందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ ను అందజేసిన మాజీ -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త



**జవహర్ నగర్, మార్చి,10:( వార్తా ప్రభ)** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్త సూచించారు.. జవహర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆణిముత్యాలు పేరిట పదివేల రూపాయలు నగదు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, అధ్యాపకులు వీర భాస్కరరావు, శ్రీనాథ్, నయీమ్, చంద్రారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

# "కామన్ మ్యాన్"కి న్యాయం జరిగేలా చేస్తా!!

**సమాజంలో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో జీవించాలి**
**ఇల్లీగల్ దందాలపై సీరియస్ యాక్షన్**
**ల్యాండ్, డ్రగ్స్ మాఫియాను జైలుకు పంపిస్తాం**
**రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా**






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** సమాజంలో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో జీవించాలి అని ప్రజలకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా తెలియజేశారు. ఈ మేరకు సోమవారం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీసుగా బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ మీడియా సమావేశంలో వివిధ వివరాలను వెల్లడించారు. ఇల్లీగల్ దందాలపై సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. ల్యాండ్, డ్రగ్స్ మాఫియాను జైలుకు పంపిస్తాం అని హెచ్చరికలు చేశారు. "కామన్ మ్యాన్"కి న్యాయం జరిగేలా చేయడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సీపీకి ముందుగా కమిషనరేట్ పోలీసు అధికారులు, సిబ్బంది గౌరవ వందనం చేసి, పుష్పగుచ్చం అందజేసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.

# ఎట్లయితే గట్లాయే తవ్వేద్దాం!!

***సర్వే నెంబర్ 399 యమ కాస్ట్లీ గురూ***
***మైనింగ్ అక్రమమా? సక్రమమా?***
***ఎవరి వాదనా వారిదే... తోడుడు మాత్రం ఇద్దరిదీ***
***జర తేల్చండి అయ్యా గీ సంగతి***







**పెద్దపల్లి: మార్చి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎట్లయితే గట్లాయే తవ్వేద్దాం అని వందకు వెయ్యి శాతం ఫిక్స్ అయ్యారు కొందరు వ్యక్తులు. కన్నాల దర్గా గుట్టగా పేరొందిన సర్వే నెంబర్ 399 యమ కాస్ట్లీ గురు అని గుసగుసలు కాదు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు స్థానిక, జిల్లా ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు. మైనింగ్ అక్రమమా? సక్రమమా? అనే డైలమాను మరికొందరు ఉన్నారు. నిజానికి పర్మిషన్ ఉన్నప్పటికీ, పర్మిషన్ హద్దులు దాటి మట్టి తరలింపు జరుగుతున్నది అనేది ప్రధాన ఆరోపణ. 40 సంవత్సరాల చరిత్ర కలిగిన దర్గా గుట్ట ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కన్ను వేసిన కొందరు దళారులు ధనార్జనే ధ్యేయంగా అక్రమంగా గుట్టను తోడుతూ మట్టిని తరలిస్తూ లక్షలు కూడ పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. జర తేల్చండి అయ్యా గీ సంగతి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా చరిత్ర కలిగిన గుట్టను తవ్వడం ఏ మాత్రం సబబు కాదని, ఇల్లీగల్ దందాల కోసం పుణ్య ప్రాంతాలను కనుమరుగు చేయొద్దనేది ప్రధాన డిమాండ్. మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్తే సమస్య పరిష్కారం అవుతుందనేది ప్రధాన ఆశాజనకపు ఆలోచనగా కనిపిస్తున్నది. చూద్దాం జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు స్పందించి అక్కడ జరిగే తథంగం అక్రమమా సక్రమమా తేల్చుతారో లేదో?.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుమార్ యాదవ్



**కూకట్ పల్లి,మార్చి10(వార్తాప్రభ)** కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ వాస్తవ్యులు శ్రీనివాస్,లక్ష్మి కుమారుడు ప్రవీణ్,భావన,ల వివాహం ఆదివారం అశోక్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఈ యొక్క వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో 122 డివిజన్ అధ్యక్షుడు బాష్పాక యాదగిరి, కాలనీవాసులు,బంధు మిత్రులు, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఎడిటోరియల్

## బాబు లోకేష్ తప్ప ఆయన పేరు ఎత్తని వర్మ !

పిఠాపురం వర్మ టాక్ ఆఫ్ ది డే గా నిలిచారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కక పోవడం మీదనే రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఆయనకు అనుకూలంగా మరో విధంగా ఈ చర్చ సాగుతూనే ఉంది. తనకు ఎమ్మెల్సీ పదవి దక్కలేదని వర్మ ఏమి చేస్తారు అన్నది కూడా అంతా ఆసక్తిగా చర్చించుకున్నారు. అయితే వర్మ తన పాతికేళ్ళ రాజకీయ అనుభవాన్ని రంగరించి చూపించారు. ఎంతో పరిణతితో ఆయన వ్యవహరించారు. నిజానికి అయితే ఎవరైనా ఆశావహులు షాక్ కి గురి అయితే ఒకటి రెండు రోజుల పాటు మీడియా ముందుకు రారు. కానీ వర్మ మాత్రం వెంటనే మీడియా ముందుకు వచ్చారు. అంతే కాదు తన అనుచరులను పార్టీ కార్యకర్తలను కూడా ఆయన ఉద్దేశించి మాట్లాడారు. అంతా చంద్రబాబుకు లోకేష్ కి అండగా ఉండాలని కోరారు. చంద్రబాబు పట్ల పూర్తి విశ్వాసం ప్రకటించారు. అదే సమయంలో లోకేష్ ని భవిష్యత్తు ఆశాకిరణం అని యువ రథ సారధి అని వర్మ కొనియాడారు. తాను చంద్రబాబు లోకేష్ ఆదేశాలతోనే 2024 ఎన్నికల్లో పిఠాపురంలో కూటమి గెలుపు కోసం కృషి చేశాను అని చెప్పిన వర్మ కూటమి గెలిచింది అని అన్నారు తప్ప పవన్ కళ్యాణ్ పేరు మాత్రం చెప్పలేదని అంతా చర్చించుకుంటున్నారు. అదే సమయంలో కూటమి విజయం కోసం అని ఆయన అంటూ వచ్చారు. ఇక పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ ని కాపాడుకుంటామని వారి మీద ఈగ వాలినా సహించమని ఆయన చెప్పడాన్ని కూడా విశేషంగానే చూస్తున్నారు. ఏపీలో కూటమి అధికారంలో ఉంది. పిఠాపురంలో మిత్రపక్షం ఉంది. మరి టీడీపీ క్యాడర్ మీద ఈగ వాలనివ్వను అని వర్మ ఎవరిని ఉద్దేశించి మాట్లాడారు అన్నది కూడా చర్చించుకుంటున్నారు. మరో వైపు చూస్తే వర్మ తెలివిగానే వ్యవహరించారు అని అంటున్నారు. ఆయన పార్టీని వీడిపోవాలని ఎవరైనా అనుకుంటే అది తప్పు అని నిరూపించారని అంటున్నారు. వర్మ పార్టీని వీడాలని కనుక డెసిషన్ తీసుకుంటే అది ఆయనకు రాజకీయంగా ఆత్మహత్యా సదృశ్యంగానే ఉండేది అని అంటున్నారు. కానీ ఆయన అలా కాకుండా జై చంద్రబాబు జై లోకేష్ అంటూ ఫుల్ రీచార్జితో ముందుకు రావడంతో పిఠాపురం సైకిల్ మళ్ళీ పరుగులు తీస్తుందని అంటున్నారు. అంతే కాదు వర్మకు మరింతగా టీడీపీ అధినాయకత్వం వద్ద మార్కులు పడతాయని అంటున్నారు. నిజానికి చూస్తే వర్మకు లోకల్ గా జనసేన నేతలకు మధ్య గ్యాప్ ఉంది తప్ప ఆ పార్టీ పెద్దలతో లేదని అంటున్నారు. ఇక ఎమ్మెల్సీ దక్కని వర్మ పార్టీని ధిక్కరిస్తే ఒక విధంగా నష్టపోయి ఉండేవారు అని అంటున్నారు. ఆయన టీడీపీకి దూరం కావాలని కోరుకునే వారి ఆశలను నిరాశ చేస్తూ తాను ఎప్పటికీ బాబుకు భక్తుడినే అని పక్కా క్లారిటీతో వర్మ స్టేట్మెంట్ ఇచ్చారని అంటున్నారు.

## ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలు సమస్యలు అత్యంత త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులకు ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా జోనల్ కార్యాలయాలతో పాటు 286 సచివాలయాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను శాఖధిపతులు, జోనల్ అధికారులు, సచివాలయం సిబ్బందితో సమస్యలను చర్చించి సమస్యలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలపై సూచించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సచివాలయం పరిధిలో సమస్యలను ఎలా పరిష్కరించాలి వంటి అంశాలపై చర్చించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 21 ఫిర్యాదులు అందగా అందులో ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం లో 5 అందుకున్నారు, ఇంజనీరింగ్ 11, హెల్త్ 2, ఎస్టేట్ 1 , ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి.సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఆర్ ఎఫ్ ఓ వెంకటేశ్వరరావు, జెడి (అమృత్) మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ లత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజీ సూర్యకుమార్,, తదితరులు పాల్గొన్నారు.

## “జగన్మాత సన్నిధిలో సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి “

**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనక దుర్గమ్మ వారిని కుటుంబ సమేతంగా సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకట నారాయణ భట్టి సోమవారం దర్శించుకున్నారు. సోమవారం ఉదయం ఇంద్రకీలాద్రికి వచ్చిన న్యాయమూర్తిని పండితులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతించారు. శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఏర్పాటు చేసి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.



# అయ్యా..బాబ్బాబు..నిరుద్యోగ భృతి అందజేయండయ్యా

**● ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల న్యాయం కోసం భిక్షాటనతో నిరసన ప్రదర్శనలు ● బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించక పోవడం సరికాదు. ● ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలుామిల్ మొజ్జాడ యుగంధర్,పరుచూరి రాజేంద్ర బాబు.**



**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ యువతకు మీరిచ్చిన హామీ ప్రకారమే ఒక్కొక్కరికి బాకాయిపడ్డ 33000 భృతి చెల్లించాలనే డిమాండ్ తో ఎఐవైఫ్ ఆధ్వర్యంలో అయ్యా... బాబ్బాబు.. ఉద్యోగాలు లేవు - నిరుద్యోగ భృతి కుడా లేదు అంటూ సోమవారం వినూత్న నిరసనగా భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం ,ఎన్నికల హామీ లను అమలు చేయడంలో కుటమి ప్రభుత్వం విఫలం చెందిందని బాబు మెగాడీఎస్సీ ఎక్కడ, అని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు మొజ్జాడ యుగంధర్,పరుచూరి రాజేంద్ర బాబు లు ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వము ఒక్కొక్కరికి బాకాయి పడ్డ రూ 33000 నిరుద్యోగ భృతి చెల్లించాలని , బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ ఆలంకార్ కూడలి వద్ద ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు అంటూ భిక్షాటన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగలం పాదయాత్ర సమయంలో ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ లు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చేస్తామని వచ్చిన 10 నెలల్లో నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనే దేయంగా 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగుల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి పెద్దలు నేడు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి మాటను మరచారని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టోలో చెప్పినటువంటి ప్రచురించినటువంటి మాటలను నేడు మరచి పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు మెగా డీఎస్సీ పేపర్ల కే పరిమితమైందని ఆరు నెలలకు గడుస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాలేదని వేలాదిమంది నిరుద్యోగ యువత ఉద్యోగాల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియక మెల్లలో తాళిబొట్లు అమ్మి మరీ కోచింగ్ సెంటర్లో విద్యను అభ్యసిస్తున్నారని ఉద్యోగాలు వస్తాయో రావు అనేటువంటి భయోందాలను ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకి తెలియడం లేదా అని చెప్పి విమర్శించారు. అందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతూనే గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాల్లో పనిచేసినటువంటి అనేకమంది నిరుద్యోగుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నుండి పీకేస్తుందని ఎటువంటి ఆంక్షలు లేకుండా నిరుద్యోగ భృతి చెల్లించాలని అన్నారు. బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి రూపాయి కూడా కేటాయించక పోవడం విచారకరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు, రాష్ట్ర నాయకులు కొన్నా శ్రీనివాసులు, ఎఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కారేపు కార్తీక్, మందగల్ల సాయి కుమార్, ఎఐవైఎఫ్ నగర ఆఫీసు బేరర్లు శింగంశెట్టి మోహన ప్రసాద్,లంకె సాయి, శీరం రవి కుమార్, గుంజా క్రాంతి కుమార్, ఆంజనేయులు , తోట ప్రవీణ్, గాడి అజయ్ మమత, నరేష్, స్వప్న, నాగ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# భవానీపురం రైతు బాజారులో డంపర్ బిన్స్ పెంచండి... కుళ్లు కంపు నివారించండి

**● నినియోగదారులను ముక్కుపుటాల అదురుతున్నాయి....ఈగలు సైన్యం ముసురుతున్నాయి**
**● భవానీపురం రైతు బాజారులో చెత్త సమస్యకు శాస్వితం పరిష్కారం చేయండి మహా ప్రభో**
**● వేలాదిమంది కూరగాయల వినియోగదారుల గోడు విన్పించుకోండి ● వి ఎమ్ సి కమిషనర్ ధ్యాన చంద్ర స్వయంగా పర్యవేక్షణ చేయాలి**



**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో సందు సందుకు తిరుగుతూ ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర నగరంలో రైతు బాజారుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పై కూడా దృష్టి పెట్టాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దోమలు నియంత్రణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి డ్రోనులతో దోమలు నివారణ చర్యలు చేపడుతున్నారు. దానికోసం స్వయంగా తెల్లవారుజామున రోడ్లు ఎక్కుతున్నారు.అంతా బాగానే ఉంది.అలాగే రైతు బజారుల్లో పారిశుద్ధ్య నిర్వహణ కూడా సక్రమంగా అమలు చేసే దిశగా ధ్యాన చంద్ర స్వయంగా రంగంలోకి దిగాలని వినియోగదారులు కోరుతున్నారు.విజయవాడ నగరంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వేలాదిమంది కూరగాయల వినియోగదారులను కుళ్లు కంపునుండి కాపాడాలని వారి గోడును పట్టించు కోవాలని స్వయంగా మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర భవనిపురం రైతు బజారు దుస్థితి గమనించాలని భవానీ పురం రైతు బజార్ వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సుమారు 106 షాపులున్న ఈ రైతు బజారులో ప్రత్యక్షంగా పరోక్షంగా వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి పొందుతున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే రైతు బాజారులో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా అమలు చేయాలి అక్కడ సరిపడా డంబర్ బిన్స్ లేకపోవడంతో కూరగాయల వ్యర్ధాల తొలిగింపు చర్యలు నిరంతరం జరగాలి. మిగిలి పోయిన, కుళ్ళిపోయిన కూరగాయలు రైతులకు (వ్యాపారులకు),తీరని నష్టం జరుగుతుంది. అలాగే రైతు బాజారులో వినియోగదారులకు కుళ్లిన కూరగాయల కంపు (దుర్గంధం) అనారోగ్యం పాలుచేస్తుంది.ఇక్కడ రైతు బజార్ సిబ్బందికి స్థానిక పారిశుద్ధ్య సిబ్బందికి సమన్వయం లోపించింది. దాంతో సకాలంలో డంపర్ బిన్స్ తొలిగింపు జరగడంలేదని చెప్పాలి. పైగా అవరమైనన్ని డంబర్ బిన్స్ ఇక్కడ లేని కారణంగా రైతు బాజారులో వ్యాపారులు కుళ్లిన , వాడిపోయిన కూరగాయలు డంపర్ బిన్స్ పక్కనే క్రింద పారేస్తున్నారు. శానిటరీ సూపరవైజర్లు ఇలాంటి సమస్యలు పరిష్కారం ప్రత్యేక దృష్టి సారించాలి.లేకుంటే రైతు బజారుకు వస్తున్న వినియోగదారులు జబ్బులు కూడా ఇక్కడ నుండే తీసుకెళ్లే పరిస్థితి తేవద్దని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంద్రకీలాద్రి పై శాశ్వత అభివృద్ధి పనులుపై పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష



**విజయవాడ పశ్చిమ మార్చి 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై శాశ్విత అభివృద్ధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు శాశ్వత ప్రాతిపదికన మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఆలయ అధికారులతో చర్చించి సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. దుర్గమ్మ ఆలయం అభివృద్ధిపై ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.. సమీక్షలో ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ అధికారులు.. మరియు టెక్నికల్ టీమ్ పాల్గొన్నారు.. కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, చేపట్టబోయే పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు.. వివిధ పనులకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే శతాబ్దం అవసరాలకు తగ్గట్లుగా దుర్గగుడి ఘాట్ రోడ్, శాశ్వత క్యూలైన్ల నిర్మాణం, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడానికి వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ఎస్కలేటర్ల నిర్మాణం వంటి విషయాలపై చర్చించారు.వచ్చే విజయదశమి నాటికి మౌలిక సదుపాయలను మెరుగుపరచాలని కోరారు. భక్తులకు విశ్రాంతి గదులు, కాటేజీలు లాంటివి నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.. అన్ని శాఖల సమన్వయంతో మాస్టర్ ప్లాన్ ను పగడ్బంది గా రూపొందించాలని కోరారు . కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె వి ఎస్ ఆర్ కోటేశ్వరరావు, వైకుంఠేశ్వరరావు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ హెచ్ ఓ డి శ్రీనివాస్, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు, టెక్నికల్ టీం సిబ్బంది బోరా శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

## గృహ నిర్మాణ సంస్థ అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**ఇబ్రహీంపట్నం, మార్చి 10(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గొల్లపూడి టీడీపీ కార్యాలయంలో మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు అసోసియేషన్ నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లో 2006 నుంచి సుమారు 19 సంవత్సరాలుగా వర్క్ ఇన్ స్పెక్టర్లుగా, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా, మండల ఇన్ చార్జిలుగా, ఔట్ సోర్సింగ్ కార్మికులు పని చేస్తున్నారని చెప్పారు. అందరికీ ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్, హెచ్ఆర్ పాలసీ కల్పించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్థాపించిన హౌసింగ్ కార్పొరేషన్ అంతరించి పోకుండా హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించి బాధ్యతలు అప్పగించాలని కోరారు. కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలో కానీ ఎన్ఎంఆర్ లుగా అయినా మార్పు చేసి సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. గృహ నిర్మాణ సంస్థలో ఖాళీ అయిన ఏఈ పోస్టులను గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులతోనే భర్తీ చేయాలని, డీఈవో లకు జూనియర్ అసిస్టెంట్ లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికులు ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులుగా గుర్తించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లావణ్య నాయక్, డీఈవో ప్రేమ్, వర్క్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కొరిమెర్ల హైస్కూల్ నందు ఘనంగా సరస్వతి పూజ



**సంగం, మార్చి 10 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంఘం మండలంలోని కొరిమెర్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మార్చిలో జరుగు పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత శాతం పెంచి స్కూలుకు మంచి పేరు రావాలని ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. తదుపరి సాయంత్రం పాఠశాలల్లో వార్షికోత్సవ సంబరాలను ప్రధానోపాధ్యాయులు రామానుజం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటల పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రికలు ఆవిష్కరణ



**సంగం, మార్చి 10 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం బస్టాండ్ సెంటర్ లో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు మావిళ్ల ఆనంద్ రావు, తోట భాస్కర్, గుమ్మాలపాటి మదన్ ఆధ్వర్యంలో ఆవిర్భవ దినోత్సవం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈనెల 14తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కాగా నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. వారు మాట్లాడుతూ జనసేన పార్టీ గత 13 సంవత్సరము ల నుండి దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఒడిదుడుకుల, అవమానాలు తర్వాత కూటమి అధికార భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గ సంగం మండలం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం మండల జనసేన పార్టీ నాయకులు, అభిమానం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని బ్రాహ్మణ వీధిలోని 114,115, వార్డు సచివాలయాలను కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు తో కలిసి సోమవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా బ్రాహ్మణ వీధిలోని సచివాలయాలను సందర్శించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరును ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నా రు.ఉద్యోగులు సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు.పశ్చిమ లోని గ్రామ, వార్డు సచివాలయాలను మరింత సమర్థవంతంగా మార్చడానికి 22 డివిజన్ల లో 22 సచివాలయాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలను పరిశీలించి సిబ్బంది కొరత లేకుండా చేస్తామన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలను కూడ అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో ఎన్డీయే కూటమి నేతలు గోలి శ్రీను, కనకారావు, నూకరాజు, సారేపల్లి రాధాకృష్ణ, అజీజ్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి కోసం“ఈ-హుండీ నిమిత్తం విరాళం”



**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధి అభివృద్ధి నిమిత్తం ఈ హుండీ ద్వారా విజయవాడ నగరం, పోరంకి కు చెందిన బెజవాడ రాఘవులు 1 లక్ష రూపాయలు విరాళం అందించారు. సోమ వారం ఉదయం దేవస్థానము నకు వచ్చి విరాళం అందించారు. ఆలయం లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న సేవలు గమనించి,పుణ్యకార్యాలలో ఇతోధికంగా భాగస్వామ్యం పొందాలని ఆశించానని దాత పేర్కొన్నారు.ఈ సందర్భంగా దాతకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను అధికారులు అందించారు.

# స్వయం ఉపాధి కల్పన లో ఎన్నో కుటుంబాలకు ఆర్థిక ఊరట

## 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి రుణాలపై అవగాహన కార్యక్రమం

**విజయవాడ పశ్చిమ మార్చి 10: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్వయం ఉపాధి కల్పన ఎన్నో కుటుంభాలకు ఆర్థిక ఊరట లభిస్తుంది.దాంతో తెదేపా ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాల ద్వారా తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ కృషి చేస్తున్నారని ఎంపీ కార్యాలయ ప్రతినిధులు కాకు మల్లికార్జున రావు, డాక్టర్ విశ్వనాథం చెప్పారు. సోమవారం చిట్టినగర్ లో 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో తెలుగుదేశం కార్యకర్తలకు స్వయం ఉపాధి రుణాల గురించి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లికార్జునరావు, విశ్వనాథం మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఆదేశానుసారం పలు డివిజన్లలో తెలుగుదేశం కార్యకర్తలకు స్వయం ఉపాధి పథకాల గురించి అవగాహన కలుగజేస్తున్నట్లు చెప్పారు. ఎంఎస్ఎంఈ, పిఎంఈ జి పి, బీసీ కార్పొరేషన్ ల ద్వారా తెలుగుదేశం కార్యకర్తలు సొంత



పరిశ్రమలను స్థాపించుకునేందుకు ఎంపీ కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన మేరకు విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్కరికి ఈ స్కీములని అందుబాటులోకి తెచ్చామని వారి వివరించారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వారందరూ ఈ స్కీంకి అర్హులని, లక్ష రూపాయల నుంచి కోటి రూపాయలు వరకు ఈ స్కీము నందు 50 శాతం మేరకు సబ్సిడీ లభించే రుణాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన వారు వెంటనే కావలసిన ధ్రువపత్రాలు తీసుకుని డివిజన్ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ ద్వారా ఎంపీ కార్యాలయంలో తమ దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. టిడిపి 48వ డివిజన్ డివిజన్ అధ్యక్షులు పేరా బత్తుల రమణ మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. అన్న క్యాంటీన్ నిర్వహణ,మెగా మెడికల్ క్యాంపు, రజకులకు ఇస్త్రీ బండ్లు పంపిణీ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ఎంపీ చేశారన్నారు. ఆయనకు 48వ డివిజన్లో మంచి మెజారిటీ అని తేవడం జరిగిందని చెప్పారు. కాగా చిరు వ్యాపారులు, టిడిపి కార్యకర్తలు స్వయం ఉపాధి రుణాలను తీసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలుగుదేశం కార్యకర్తలు,మహిళలు ఎక్కువమంది ముందుకు వచ్చి స్వయం ఉపాధి పథకాలు ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని రమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర నాయకులు పాల మాధవ్ , గణపా రాము, లింగంపల్లి మోహన్, 48వ డివిజన్ టిడిపి నాయకులు పిళ్ళా వెంకన్న, భోగవల్లి నాగబాబు, పిల్లా బంగారయ్య ,ఎస్కే నాగూర్, ఎండి అక్బర్, బెవర జోగేష్, ఎస్కే సుభాని, ఎస్కే నూర్మి , బోయళ్ళ కృష్ణ ,రాయన రాజా, పేరా బత్తుల వీరకుమార్, టిడిపి మహిళా నాయకురాళ్లు పేరా బత్తుల రాజేశ్వరి, ఇలిపిళ్ళ లక్ష్మి, లింగం వాణి,దాసరి నాగమణి, బొంత సీత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రుణాల అర్హతలను తెలియజేసే మినీ బుక్ లెట్ లను పంపిణీ చేశారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో నిరసన ప్రదర్శనలు

### అన్నమయ్య(కడప) జిల్లా రాయచోటిలో హిందువులపై కేసు నమోదు చేసిన ఎస్ ఐ పై చర్యలకు డిమాండ్



**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కడపజిల్లా రాయచోటి లో జరిగిన శ్రీ వీరభద్ర స్వామి పార్వేడు ఉత్సవంపై ముస్లింల దాష్టీకానికి, బదులు హిందువులపై అక్రమ కేసులు పెట్టిన ఎస్.ఐ మీద కఠిన చర్యలు తీసుకోవాలని ,హిందులపై పెట్టిన అక్రమకేసులు తొలగించాలని కోరుతూ సోమవారం విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు విజయవాడలో ధర్నాచౌక్ లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తమ డిమాండ్లను ఉదహరించి ఎస్ ఐ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కి, డిప్యూటీ సిఎం కి కలెక్టర్ ద్వారా విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు, వి హెచ్ పి ప్రాంత సంఘటన మంత్రి శ్రీ శ్రీనివాస రెడ్డి ,ప్రాంత కోశాధ్యక్షులు దుర్గాప్రసాద్ రాజు , వి హెచ్ పి విజయవాడ మహానగర్ అధ్యక్షులు సాన శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు రాఘవరాజు,వై ఎస్ ఎస్ ప్రసాద్ ,కార్యదర్శి క్రోవి రామకృష్ణ , సహాయ కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్,కోశాధికారి పేర్ల రవీంద్ర గుప్తా, హిందూ చైతన్య వేదిక నుంచి వెంగళరావు ,అర్జున్ రావు, సంఘ వివిధ క్షేత్రాల పెద్దలు,హిందూ బందువులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వధ్యేయం

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు .భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో ఆయన సోమవారం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) ప్రొగ్రాం లో భాగంగా కోలిండియా లిమిటెడ్ రోటరీ మిడ్ టౌన్ వారి సహకారంతో గతంలో టైలరింగ్ లో మహిళలకు శిక్షణ ఇచ్చారు.. శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు మహిళలకు సోమవారం కుట్టు మిషన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం తగిన ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి పొందడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవం నాడు రాష్ట్రవ్యాప్తంగా కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. అదే విధంగా కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థల ద్వారా మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుజనా పిలుపునిచ్చారు. కూటమిపది నెలల పాలనలో పశ్చిమ లో సుజనా ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీడ్స్ ఫౌండేషన్ సహకారంతో విజయ దీపం కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. అలాగేనిరుపేదలకు అండగా సీఎం ఆర్ ఎఫ్ నిరుపేదలకు కొండంత అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని సుజనా చౌదరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గం లోని లబ్ధిదారులకు రూ 30 లక్షల 86 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎన్డీయే కార్యాలయంలో పంపిణీ చేశారు . పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో భరోసానిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు పైలా సోమినాయుడు, బుల్లా విజయ్ కుమార్, యేదుపాటి రామయ్య, ముదిగొండ శివ, దేవిన హరిప్రసాద్, పచ్చిపులుసు ప్రసాద్,మహేష్,వెంపలి గౌరీ శంకర్, తిరుపతి అనూష, రౌతు రమ్య ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ 11 అన్న క్యాంటీన్లో త్రాగునీటికి ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలన



**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అయోధ్య నగర్ బుడమేరు కాలువ వద్దకు లో ఉన్న అన్న క్యాంటీన్లో ప్రజలకు సిద్ధమైన త్రాగునీరిన అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారము ఉదయం అధికారులతో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో కు ఆహారం కోసం వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 11 అన్నా క్యాంటీన్లో ఉన్న ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ లోనూ అమర్చారని తెలిపారు. మరుగుదొడ్లు, వాడుక నీరు పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని ఎండాకాలంలో ఆహారం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నీడను ఇచ్చే విధంగా, అధికారులు చర్యలు తీసుకుని ఏర్పాటు చేయాలని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 11 అన్న క్యాంటీన్లో ఉన్న నోడల్ ఆఫీసర్లను షఫుల్ చేయాలని, తద్వారా ప్రతి ఒక్క అన్న క్యాంటీన్ ఎప్పటికప్పుడు నిత్య నూతన ఆలోచనలతో అభివృద్ధి చెందుతుందని అధికారుల పర్యవేక్షణ ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పీ వెంకటనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, బయాలజీ సూర్యకుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల కాలనీ లో పాడుబడ్డ బావి పూడ్చివేత,



**రెడ్డిగూడెం మార్చి 10: (వార్తాప్రభ ప్రతినిధి):** వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతోరెడ్డిగూడెం రజకుల కాలనీలో కాలనీ వాసుల కోరిక మేరకు, మండల కూటమి నాయకుల సహకారంతో శ్రీ ముప్పిడి నాగేశ్వరరెడ్డి పురాతనంగా పాడుబడి, నీరు లేని నిరుపయోగంగా ఉన్న బావిని పూడ్చివేయడానికి శ్రీకారం చుట్టారు.ఈ మంచి పనితో రజకుల కాలనీవాసుల అనేక ఏళ్ల కోరిక నెరవేరుతుంది. పూడ్చబడిన ప్రదేశంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది అని హర్షం వ్యక్తం చేశారు.ఇది స్థానిక ప్రజలకు మరిన్ని వసతులను అందించేందుకు, సామాజిక సమగ్రతను పెంపొందించేందుకు జరిగిన మరో శుభపరిణామం అన్నారు. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం అని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లోటీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, జనాలపాటి వేణుగోపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం లోని ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర విన్నపం

**కనిగిరి మార్చి 10 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి అభివృద్ధే ధ్యేయంగా, ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో సోమవారం పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వరుసగా మూడోసారి అసెంబ్లీలో కనిగిరి నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించి, కనిగిరి అభివృద్ధే లక్ష్యమని స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాల ఎనిమిదో రోజు కనిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్టల్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ఆయన కోరారు. మహాత్మా జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ను ఇటీవల మంత్రి సవిత సందర్శించారు. అక్కడి పరిస్థితులను గమనించిన మంత్రి, విద్యార్థులకు సరైన రక్షణ, వసతి సౌకర్యాలు లేవని తెలిపారు.ఈ స్కూల్ 2022 నుండి కనిగిరిలో అద్దె భవనంలో నడుస్తోంది. ప్రస్తుతం 203 మంది విద్యార్థులు ఉన్న ఈ స్కూల్కు నూతన భవనం నిర్మించి, అక్కడకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ స్కూల్ కు శాశ్వత నూతన భవనం నిర్మాణానికి వీలైనంత త్వరగా నిధులు కేటాయించాలని అసెంబ్లీ వేదికగా మంత్రిని కోరారు. విద్యార్థులకు మెరుగైన అవకాశాలను అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అగ్రికల్చర్, ఐటీ, ఇండస్ట్రియల్ సెక్టార్లలో శిక్షణ అవకాశాలు కల్పించాలని తద్వారా వారికీ ఉపాధి అవకాశాలను బిసి వెల్ఫేర్ ద్వారా అందించాలని ఎమ్మెల్యే కోరారు.బీసీ హాస్టల్స్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణం 70% పూర్తయింది,




ఇంకా 30% పనులు పెండింగ్లో ఉన్నాయి. ఈ నిర్మాణం ప్రారంభమై ఐదేళ్లు కావస్తున్నప్పటికీ, పూర్తి కాకపోవడం వల్ల భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని, మిగిలిన పనులు త్వరగా పూర్తయ్యేలా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.కనిగిరిలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్ సలహాతో దాతల సహకారంతో కెఎంసి విధానం తీసుకొచ్చినట్లు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాక, కనిగిరి ప్రభుత్వాసుపత్రిని దాతల సహకారంతో ఆధునీకరించామని, 10 ఏళ్ల తరువాత సిహెచ్సి హాస్పిటల్లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ సిహెచ్సి హాస్పిటల్ అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు.

# నాగులవెల్లటూరు గ్రామ చెరువుకు గండి

**పరిశీలించిన సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి**

**చేజర్ల మార్చి 10 (వార్తాప్రభ)** మండలంలోని నాగులవెల్లటూరు గ్రామ చెరువుకు గండి పడడంతో సమాచారం తెలుసుకున్న సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి సోమవారం సాయంత్రం చెరువు దగ్గరకు చేరుకుని పరిశీలించారు.సోమశిల దక్షిణ కాలువ 5 ఎల్ నుండి విడుదలయ్యే నీటిని తాత్కాలికగా నిలుపుదల చేయాలని అధికారులకు తెలిపామన్నారు.నీటి ప్రవాహం తగ్గిన వెంటనే మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మరమ్మతులు చేపడతామన్నారు.



# భవిత స్కూల్లో బేబీ గీతికా రాం జన్మదిన వేడుకలు

**జగ్గయ్యపేట మార్చి 10 (వార్తప్రభ)**పట్టణం లో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల ప్రత్యేక పాఠశాల భవిత స్కూల్ లో స్కూల్ విద్యార్థిని గోనుగుంట్ల గీతికారాం 12వ పుట్టినరోజు వేడుకలను సోమ వారం నిర్వహించారు. జగ్గయ్యపేట ఎస్సై 1 జి రాజు, లిటిల్ ఏంజిల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్. ఆర్.ఎస్ శ్రీనివాస్, జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, రాష్ట్ర వాసవి సేవా సమితి నాయ కుడు కాకరపర్తి సోమేశ్వరరావు తదితరులు హాజరయ్యారు వారి సమక్షంలో గీతికారం తాతయ్య వెంకటేశ్వరరావు తండ్రి ధనుంజయ్ తల్లి రాధిక ఇతరులు కేక్ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం వారికి బిర్యానీ, కూల్ డ్రింక్ లు అందజేశారు.

# పౌర్ణమి నాడు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణలో అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయాలి

## దుర్గగుడి ఈవో కు శ్రీ శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఏపీ కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి వినతి



**విజయవాడ పశ్చిమ మార్చి 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీకనకదుర్గమ్మ ఇంద్ర కీలాద్రి గిరి ప్రదక్షిణ సమయంలో భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేయాలని శ్రీ శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఏపీ కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి ఒక ప్రకటనలో దుర్గగుడి ఈవో కు విజ్ఞప్తి చేశారు. దుర్గమ్మ వారి గిరిప్రదక్షిణ లో పాల్గొనే భక్తులు ఈ ప్రసాదాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వీకరించడం గతంలో జరిగేదనీ అన్నారు. అయితే గత కొంత కాలం నుంచి గిరిప్రదక్షిణ సమయంలో అమ్మవారి ప్రసాదం తమకు అందడం లేదన్న ఆవేదన భక్తులు కనబరుస్తున్నారని తెలిపారు. ఒకవేళ భక్తులకు ప్రసాదాల పంపిణీ దేవస్థానానికి భారంగా మారినట్లయితే, భక్తులను సంప్రదిస్తే భక్తులే స్వయంగా ప్రసాదాలను వితరణ చేసే అవకాశం ఉందని బుల్లబ్బాయి పేర్కొన్నారు. శ్రీ దుర్గమ్మ వారి గిరిప్రదక్షిణలో ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొనే వేలాది మంది భక్తులతో పాటుగా గిరిప్రదక్షిణ సమయంలో అమ్మవారిని దర్శించుకునే స్థానిక భక్తులకు కూడా ప్రసాదాలను అందజేస్తే ఎంతో వైభవంగా ఉంటుందని తెలిపారు. కాగా శ్రీ శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఏపీ అధ్యక్షులు ఎస్. వాసు, సెక్రటరీ వెంకయ్య ,వీ రామకృష్ణ. మారుతి, కిరణ్ తదితరులు కూడా దుర్గగుడి అధికారులకు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# లయోలా కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేత





**విజయవాడ పశ్చిమ మార్చి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆంధ్ర లయోలా కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య సమితి సభ్యులు స్వర్గం దుర్గారావు మాట్లాడుతూ అటానమస్ స్టేటస్ కోల్పోయి మూడు సంవత్సరాలు అవుతున్న ఇంకా విద్యార్థులకు అటానమస్ ఉందని అబద్ధాలు చెబుతూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని కృష్ణ యూనివర్సిటీ నుంచి అఫిలియేషన్ కూడా లయోలా కళాశాల కోల్పోయిందని అయినప్పటికీ లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల యొక్క జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు. కృష్ణ యూనివర్సిటీ నియమించిన త్రిసభ్య కమిటీ కూడా అటానమస్ కోల్పోయిందని, రిటేన్ కోసం వారికి ఎటువంటి అప్లికేషన్ రాలేదని కళాశాలలో జరుగుతున్నటువంటి అవకతవకలన్నిటిని రిపోర్టులో పొందుపరచడం జరిగినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థుల గోడును ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటానమస్ పేరును అడ్డుపెట్టుకొని విచ్చలవిడితనానికి పరాకాష్టగా లయోలా కళాశాల ప్రధానోపాధ్యాయులు మరియు యాజమాన్యం వ్యవహరిస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ లక్ష్మిశా కి వినతి పత్రం అందజేసి లయోలా కళాశాల అవకతవకలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిటీ సెంట్రల్ జోన్ కన్వీనర్ వరుణ్, సిద్ధార్థ కళాశాల అధ్యక్షుడు శ్యామ్ మరియు కార్యకర్తలు అఖిల్,మోజెస్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యక్తిత్వ వికాసం పై అవగాహన పెంచుకోవాలి

## కేబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ తూనుగుంట్ల శ్రీనివాసులు



**విజయవాడ పశ్చిమ, మార్చి 10:- (వార్తా ప్రభ ప్రతినిధి)** యువత వ్యక్తిత్వ వికాసం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని ఎం ఎస్ ఆర్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఎస్ కే పి వి హిందూ హైస్కూల్, ఎంఎస్ఆర్ స్కూల్స్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూనికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి జ్ఞానం సంపాదించాలని, సంపాదించిన జ్ఞానంతో ఉన్నతి సాధించాలని ఆయన సూచించారు. కేబీఎన్ కళాశాల ద్వారా వివిధ రకాల కోర్సులలో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అత్యుత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. తమ కళాశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే ఏఐ టెక్నాలజీతో విద్యా బోధన అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.హిందూ హైస్కూల్ ఎమ్మెస్సార్ పాఠశాలల్లోనీ పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కేబీఎన్ షైన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణ రావు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రథమం, దేశస్థాయిలో 13వ ర్యాంకు సాధించటం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. రామకృష్ణ, కేబీఎన్ షైన్ అధ్యాపక సిబ్బంది, హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు, ఎమ్మెస్సార్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని పి. శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ, 11వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వెనిగండ్ల..



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గుడివాడ పట్టణంలోని 11వ వార్డు నక్కల కాలువ ప్రాంతంలో సోమవారం పర్యటించి డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము. గత పాలకులు నిర్లక్ష్యంగా వదిలేసిన నక్కల కాలువ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతాననీ స్థానికులతో చర్చించి, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని తెలియ జేసిన శాసనసభ్యులు వెనిగండ్ల రాము. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టీడీపీ నాయకులు సయ్యద్ జబీన్, పట్టపు చిన్నా, కరీముల్లా, సయ్యద్ గఫార్, వీరంకి వేణు, మోబిన్, శ్రీనివాస, స్థానిక పెద్దలు ప్రకాష్ రావు, మేకల ప్రసాద్, నరసింహారావు, మన్యం వెంకటేశ్వరావు, శుకూర్, పసుపులేటి రవి, సునీల్, వేల్లంకి క్రిష్ణ, శంకర్రావు, బాబు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న శ్రీ ఉమా నాగలింగేశ్వర క్షేత్ర వార్షికోత్సవాలు

● స్వామివారి కళ్యాణ మహోత్సవాలు.. అన్న సమారాధనలో భక్తులు పాల్గొనాలి : దేవస్థాన ధర్మకర్త గంటా రాజు స్వామి



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :**వలివర్తిపాడు పంచాయతీ బైపాస్ రోడ్డులోని శ్రీ పరివార సమేత శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 15వ తేదీన దేవస్థాన 16వ వార్షిక మహోత్సవాలు జరగనున్నాయి. వార్షిక మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఉదయం దేవస్థాన ప్రాంగణంలో రాట ప్రతిష్ట పూజలను వేద పండితుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్త గంటా రాజు స్వామి దంపతులు, మరియు భక్తులు రాట ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నారు. దేవస్థాన వార్షిక మహోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం నుండి దేవస్థానంలో విశేష హెూమ పూజ కార్యక్రమాలు, మరియు శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయని దేవస్థాన ధర్మకర్త గంటా రాజు స్వామి తెలియజేశారు. కళ్యాణ మహోత్సవాలు మరియు హెూమ పూజల అనంతరం అఖండ అన్న సమారాధన నిర్వహిస్తామని, దేవస్థాన వార్షిక మహోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని గంటా రాజు స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గౌతమి, శైలేంద్ర, శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** సోమవారం ఉదయం ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతం వేడుకలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీ శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండాలనీ.. ముఖ్యంగా కడుపులో బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగాలనీ కోరుకుంటూ శ్రావణీ, జి. వీరమ్మ తదితరులకు ఈ సీమంతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. దీవెన ఎంజిఎఫ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ వి. ప్రతిమ, ట్రెజరర్ ఎం. కృష్ణకుమారి లతో పాటు కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పద్మావతి, లక్ష్మీకుమారి, శాంతి, భాను, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో జరిగిన సంఘటన పై హిందూ సంఘాల నిరసన



**నందిగామ, మార్చి 10 (వార్తాప్రభ) :** విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో కడప జిల్లా రాయచోటి గ్రామంలో జరిగిన వీరభద్ర స్వామి ఊరేగింపు మహోత్సవంలో హిందువులపై దాడిని ఖండించారు.కడప జిల్లా రాయచోటి గ్రామంలో వీరభద్ర స్వామి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమంలో కొందరు మూకలు స్వామివారి ఊరేగింపుని అడ్డుకొని హిందువులపై దాడులు చేసి గాయపరిచి మళ్లీ తిరిగి వారి మీద కేసు నమోదు చేయించిన విషయంపై సోమవారం స్థానిక రైతు పేట సెంటర్ వద్ద ధర్నా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిపై నందిగామ ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ అక్కడ జరిగిన సంఘటనపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమ కేసులు పెట్టిన హిందువులను తక్షణమే విడుదల చేయాలని ఈ కేసు దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవో నీ కోరారు.ఈ కార్యక్రమంలో వాచస్పతి, అడపా స్వామి ,మునగంటి కామేశ్వరరావు ,అశోక్, శర్మ, శ్రీనివాసరావు, పూజారి రాజేష్, వడ్డెల్లి సుధాకర్, వెంకట్రావు ,కనితి సుబ్బారావు, కోవెలమూడి వెంకటనారాయణ, ఊటుకూరు సత్యనారాయణ , అక్కిస్వామి ,తులసి కృష్ణ, లక్ష్మణ్ , శివ, అమరలింగాచారి, నాగమయ్య, గోపి, బాదర్లఆంజనేయులు, రావూరి రమేష్, గోనెల సత్యనారాయణ, హిందూ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం..

● తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించాం.. ● ఇబ్బందులను అధిగమించి ప్రజలకు తాగునీటి సరఫరా చేసేలా చర్యలు.. ● దాతల సహకారంతోనూ జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

**విజయవాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని.. తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేసి నీటి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి తాగునీటిని సరఫరా చేసేలా అధికారులను ఆదేశించడం జరిగిందని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చల్లటి మజ్జిగ తాగునీటిని సరఫరా చేసేలా చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని లక్ష్మీశ తెలిపారు. వేసవిలో కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసే సందర్శకులు, అధికారులు, సిబ్బందికి దాహార్తిని తీర్చేందుకు ఆపద్బాంధవులు ట్రస్ట్ సహకారంతో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 286 గ్రామ పంచాయతీలు, 794 ఆవాసాల్లో 19 సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, 366 రక్షిత నీటి సరఫరా పథకాలు, 63 చిన్న రక్షిత నీటి సరఫరా పథకాలు, 439 డైరెక్ట్ పంపింగ్ పథకాలు, 7,917 చేతిపంపులు ఉన్నాయని.. వీటితో పాటు 44 ప్రభుత్వ, 594 ప్రయివేట్ ఆర్వో ప్లాంట్స్ ద్వారా త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. నీటి వనరులకు సంబంధించి ఫ్లషింగ్ లేదా పూడికతీత, బోరుబావులు, ఇతర బావులను లోతు చేయడం వంటి పనులను పూర్తిచేసి నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజలకే కాదు.. పశుపక్ష్యాదులకూ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను స్పష్టమైన



ఆదేశాలు ఇచ్చామన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్ల తదితర ప్రదేశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు కూడా వేసవిని దృష్టిలో ఉంచుకొని తమ సిబ్బందితో పాటు బయటి నుంచి కార్యాలయాలకు వచ్చే సందర్శకుల కోసం తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మజ్జిగ సరఫరా కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహారావు, ఆపద్బాంధవులు ట్రస్ట్ చైర్మన్ కె. శ్రావణ్, డీఎంహెచ్వో డా. ఎం. సుహాసిని, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధిద్దాం..



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక మెయిన్ రోడ్ లోని జోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ సావిత్రి భాయి పూలే గారి వర్ధంతికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన వాకర్స్ జిల్లా 204 ఎలక్ట్ గవర్నర్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కోన రామారావు, కోశాధికారి తమ్మినేని రామమోహన్ రావు, బొప్పన కుటుంబ రావు, వంగపండు బ్రహ్మాజీ, ఉపాధ్యక్షులు కొమరోలు రామకృష్ణ, జ్ఞాన్ చంద్ జైన్, కందిపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే దంపతుల జీవిత చరిత్ర, వారి సేవలు అప్పటి పరిస్థితి లకు వారు పడిన కష్ట, నష్టాలను, బాధలను, వారివల్ల సమాజానికి కలిగిన మేలు గుర్తింపు నివ్వాలన్నారు.



**మల్లంపల్లి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో.. :** సోమవారం సావిత్రిభాయిపూలే వర్ధంతి సందర్భంగా మల్లంపల్లి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పోలీస్‌బడి నందు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, మిఠాయిలు పంచడం జరిగింది. తొలుత సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రధానోపాధ్యాయిని జి. శ్రీలక్ష్మీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లంపల్లి ఛారిటుబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వెంకట్రావు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. అలాగే భారతదేశ చరిత్రలో ఆమె పేరు నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి హస్టల్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి -సిపియం



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్టిఆర్ కాలనీలోని బిసి సంక్షేమ హాస్టల్‌ను నిరుపయోగం ఉంచడం వల్ల.. అది శిథిలావస్థలోకి వచ్చిందని ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి హాస్టల్‌ను వినియోగంలోకి తీసుకురావలని సిపియం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్టిఆర్ కాలనీలో నిరుపయోగం ఉన్న బిసి హాస్టల్‌ను సిపియం నాయకులు లంకా సురేంద్ర, రేపాని కొండ, మహిళా నాయకురాలు రజనీలతో కలసి ఆర్‌సిపి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీకి మొదట ఉన్న హాస్టల్ నిరుపయోగం ఉండడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగ మారిందన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి హస్టల్‌ను ఉపయోగంలో వచ్చేలా చర్యలు తీసుకోవలన్నారు.

## గ్రామకంఠం భూములకు చెల్తా నంబర్

● మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి



**విస్సన్నపేట,మార్చి 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామ కంతం భూములను రి సర్వే చేసి ఇంటి పన్ను రసీదు ఆధారంగా చల్త నెంబర్ అందజేసేందుకు వేమిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం సర్వే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి మీడియా సమావేశంలో తెలియజేశారు. గతంలో వ్యవసాయ సంబంధిత భూములు రి సర్వే చేసి హద్దులు నిర్ణయించామని అదేవిధంగా గృహ యజమానులకు చెల్తా నంబర్లు అందించేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సర్వే ,సచివాలయం ఉద్యోగులతో పాటు విస్సన్నపేట మండల పరిధిలో ఇన్చార్జ్ ఈఒపిఆర్డి హరికృష్ణ కుమార్ పాల్గొననున్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి



**హనుమాన్ జంక్షన్, మార్చి 10 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలపై వారిని కలుపుకుని పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. మల్లవల్లిలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నండూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండల అధ్యక్షులకు నియామకపత్రాలను అందజేశారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు పార్టీనీ బలోపేతం చేసేలా కార్యవర్గాలను ఏర్పాటు చేయడం జరిగిందని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు అధ్యక్షుడు ఆళ్ల సాంబశివరావు, గన్నవరం అధ్యక్షుడు గోగులమూడి రవీంద్ర, ఉంగుటూరు అధ్యక్షుడు సాలి సురేష్ కుమార్, విజయవాడ రూరల్ అధ్యక్షురాలు సువార్త వాణి, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమలం ఝాన్సీరాణి, నిమ్మకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి మూల్యాంకనం విధులుపై సమావేశం



**కాకినాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** కాకినాడ పదోతరగతి పరీక్షా పత్రాల మూల్యాంకన,విధులు తదితర అంశాలపై రిజినల్ జాయింట్ డైరెక్టర్,జోన్–II, జి.నాగమణి అధ్వర్యంలో కాకినాడ రామకృష్ణ ఆడిటోరియం హాలు నందు 10వ తరగతి స్టేట్ అబ్జర్వర్ ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు జోన్ -II నకు సంబంధించిన కాకినాడ,పశ్చిమ గోదావరి జిల్లాల డిఇఓ లు ,ఏ.సీ ఎగ్జామ్స్,సీసీ ఓ,ఏసీ ఓ లు సంబంధిత సమావేశం నందు పాల్గొన్నారు.సంబంధిత సమావేశంలో పదవతరగతి పరీక్షా ముల్యాకనం నందు విధులు, ప్రాముఖ్యత తదితర అంశంలపై రిజినల్ జాయింట్ డిరెక్టర్,జోన్–II, జి.నాగమణి సూచనలు చేసారు.అనంతరం కాకినాడ విద్యాశాఖాధికారి రమేష్, పశ్చిమ గోదావరి డిఇఓ నారాయణ సి సి ఓ,ఏ సి ఓ లకు తగు సూచనలు చేసారు.

## పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులలో నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి



**గుంటూరు,మార్చి 10 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల యమ్ బి ఏ విద్యార్థులు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల (పుల్లడిగుంట) వారు ఈ నెల 8–9 వ తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి "టెక్నో - కల్చరల్ మరియు స్పోర్ట్స్ " కార్యక్రమం లో స్టాక్ మార్కెట్ గేమ్ & బిజినెస్ క్విజ్ పోటీలలో ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించడం జరిగిందని కళాశాల పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి గారు పేర్కొన్నారు.ఈ పోటీలలో యస్ కె కమ్రూన్, టి మహిమ షారూన్, పి త్రివేణి ద్వితీయ బహుమతి, యస్ కె నిలోఫర్, యన్ ప్రభ, యస్ భార్గవి, కె జీవనశ్రీ తృతీయ స్థానాలు సాధించారు వీరు 3000 నగదు బహుమతి తో పాటుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం గారు అభినందనలు తెలియచేశారు. విద్యార్థుల అభివృద్ధి కోసం కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ఇటువంటి పోటీల లో పాల్గొనాలని, తద్వారా నైపుణ్యాలు అభివృద్ధిచెందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో యమ్ బి ఏ విభాగ శాఖాదిపతి డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ అధ్యక్షులు పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబ్జి), కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగ్ అధ్యక్షురాలు పోకూరి రాజేశ్వరిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు శేగు బబిత కటకం శ్రీ మహాలక్ష్మి కొల్లిపర అనసూయ గోళ్ళ మధులత శ్రీకాకుళపు కవిత చిన్ని గార్ల ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గాదె మోహన్ బాబు, నూకల లక్ష్మీ శివ జ్యోతి క్లబ్ పూర్వపు అధ్యక్షులు బొచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ కొల్లిపర వెంకట నరసింహారావు క్లబ్ కార్యదర్శి పెద్దమల్లు గోపాలకృష్ణమూర్తి కోశాధికారి పెదమల్లు గంగాధర్ వనిత క్లబ్ పూర్వపు అధ్యక్షురాలు కొత్త జ్యోతి కుమారి తాతా పద్మలత క్లబ్ సభ్యురాలు దర్శి భవాని క్లబ్ సభ్యులు కంతేటి హరనాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ కవితల పోటీల విజేతలు వీరే !

**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా గుడివాడ సాహితీ మిత్రులు సంస్థ సామాజిక మాధ్యమం (సాహితీ సమూహం) లో మహిళల కోసం నిర్వహించిన కవితల పోటీలో గెలుపొందిన విజేతలను నిర్వాహకుడు వసుధ బసవేశ్వర రావు ప్రకటించారు. విజేతలుగా డా. శ్రీమతి పామర్తి లీలావతి (గుడివాడ), ప్రథమ విజేతగా, శ్రీమతి హరిత (చిక్ మంగళూరు కర్ణాటక) ద్వితీయ విజేతగా, శ్రీమతి బొర్రా శిరీష (గుడివాడ) తృతీయ విజేత గా నిలిచారు. పద్య కవితను పంపిన పి.వి.వి.ఎన్ రాజకుమారికి ప్రత్యేక ప్రశంస లభించింది. ఉగాది పర్వదినం సందర్భంగా 30 వ తేదీన జరిగే సభలో విజేతలకు బహుమతీ ప్రదానం చేయనున్నట్టు వసుధ తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర యాదవ్ ఎంపిక హర్షణీయం..



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించే విషయంలో ముందడుగు వేసి యాదవ సామాజిక వర్గానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ ని ఎంపిక చేయడం పట్ల హర్షం తెలియపరిచారు. ఆంధ్ర ప్రదేశ్ జనాభా ప్రాతిపదికన యాదవుల ఓట్లు ఎక్కువ శాతం ఉన్నందున యాదవులకు సముచిత స్థానం కల్పిస్తూ యాదవ్ సామాజిక వర్గం పట్ల గౌరవం పెంపొందిస్తూ యాదవుల కు టికెట్లు ఇవ్వడంపై ముఖ్యమంత్రి మీద మరింత గౌరవం పెరిగిందని అలాగే ముందు ముందు యాదవులకు సముచిత స్థానాలు కల్పిస్తారని, ముఖ్యమంత్రి గార్కి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అలాగే ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీరాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు జాజుల మునీంద్ర, నర్ని వెంకట రామారావు, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్నార్ కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థి ప్రతిభ



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** ఏసియన్ కాలేజీ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ అండ్ యునైటెడ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విజయవాడ వారు నిర్వహించిన ఉనిఫెస్ట్ 2కె25లో అక్కినేని నాగేశ్వర రావు కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థుల ప్రతిభ.. స్థానిక అక్కినేని నాగేశ్వర రావు (ఏఎన్నార్) కళాశాల ఎం.బి.ఎ. ప్రథమ సంవత్సరం చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు బి. పల్లవి, వి. నేతాజి, ఎన్. సాయి భారత్, క్విజ్ విజ్ పోటీలో రన్నర్స్ గా నిలిచారని అలాగే డి. బిందు లక్ష్మి, అబ్దుల్ నగీన, ఎ.లీలా నాగ కుమార్ బ్రాండ్ రేసు అనే పోటీలో రాన్నేర్స్ గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ గారు తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులు అభినంధించారు.

## తడి, పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలి



**గుడివాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు ప్రతి రోజు తరలించాలని గుడివాడ మండల ప్రత్యేక అధికారి పి. సాల్మన్ రాజు పేర్కొన్నారు. మండలంలోని బొమ్ములూరులో చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో పంచాయతీ సిబ్బందికి ఏవిధంగా చెత్తను సేకరించాలి, ఇంటింటికి వెళ్ళి వారికి అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వై. విష్ణు ప్రసాద్ ఈవోపీఆర్డీ జి. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, మల్లవోలు
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. /2025 తేది : 10-03-2025

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీలో ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది:18-03-2025 వ తేదీ మంగళవారం ఉదయం గం॥ 11.00 నుండి 2.00 గం॥ వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు-5 మంది | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 2) | మంచినీటి సరఫరా నిర్వహణా పనులు - ముగ్గురు (3) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 3) | వీధి దీపముల నిర్వహణా పనులు - ముగ్గురు (3) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 4) | పారిశుధ్య ట్రాక్టరు డ్రైవరు - ఒకరు (1) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 5) | కంప్యూటర్ ఆపరేటర్ - ఒకరు (1) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

**సం/- బొర్రా సాంబ శివయ్య** **సర్పంచ్** **మల్లవోలు గ్రామ పంచాయితీ**

**సం/- టి.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు** **కార్యదర్శి** **మల్లవోలు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, బల్లిపర్రు
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 10-03-2025

కృష్ణాజిల్లా, పెడన మండలం, బల్లిపర్రు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:18-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- జోగి నాగ వరలక్ష్మి** **సర్పంచ్** **బల్లిపర్రు గ్రామ పంచాయితీ**

**సం/- బొల్లా నాగరాజు** **కార్యదర్శి** **బల్లిపర్రు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, ఐదుగుళ్ళపల్లి
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. /2025 తేది : 10-03-2025

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, ఐదుగుళ్ళపల్లి గ్రామ పంచాయితీలో ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది:18-03-2025 వ తేదీ మంగళవారం ఉదయం గం॥ 11.00 నుండి 2.00 గం॥ వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా నిర్వహణా పనులు ఒకరు (1) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 2) | వీధి దీపముల నిర్వహణా పనులు ఒకరు (1) | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

**సం/- గోవాడ ప్రేమ్ కుమార్** **సర్పంచ్** **ఐదుగుళ్ళపల్లి గ్రామ పంచాయితీ**

**సం/- బత్తిన వాసవి** **కార్యదర్శి** **ఐదుగుళ్ళపల్లి గ్రామ పంచాయితీ**

# గ్రామ సర్వేయర్ల శాంతియుత ధర్నా



**విజయవాడ,మార్చి 10 (వార్తాప్రభ) :** గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు బూరాడ వారు విమర్శించారు. అర్హత గల గ్రామ సర్వేయర్లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సర్వేయర్లకు ఉన్న ప్రత్యేక ఇబ్బందులను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు తమతో చాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోళన నిర్వహించారు. అలంకార్ ధర్నా చౌక్ లో జరుగుతున్న ఈ ఆందోళనలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గ్రామ సర్వేయర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ప్లకార్డుల ద్వారా ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. తమ మాతృ శాఖ అయిన సర్వే మరియు భూ రికార్డులు శాఖలో యాజమాన్య హక్కుల నిర్ధారించే అధికారులను సర్వే శాఖ తరుపున నియమించేలా శాఖా పరమయిన సంస్కరణలు తేవాలన్నారు. సర్ప్ లెస్ గా ఉన్న 4722 సర్వేయర్లను అర్హత గల ఇతర ప్రభుత్వ శాఖలలో తీసుకోవాలని కోరారు. వాస్తవ పరిస్థితిని మానిటర్ చేసేందుకు గ్రామ సర్వేయర్లకు మొబైల్ అప్లికేషన్ ఇవ్వాలని కోరారు. పని ఒత్తిడితో సతమతమవుతున్న తమకు కనీసం సెలవులు కూడా మంజూరు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.దీనికి కృష్ణా జిల్లా నుండి 200 పైగా పాల్గొని తమ బాధలు వ్యక్త పరుస్తూ ఆవేదనని తెలియజేశారు ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# యాదవ "భీష్మచార్య" బోయిన సుబ్బారావు యాదవ్, "జర్నలిస్ట్" రాజా నరేష్ యాదవ్ లకు ఘన నివాళి..

**తిరుపతి,మార్చి 10 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సోమ్ ప్రకాష్ యాదవ్ పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ అధ్యక్షతన అఖిల భారత యాదవ మహాసభ సీనియర్ నాయకులు దివంగత బోయిన సుబ్బారావు యాదవ్ కు మరియు సీనియర్ జర్నలిస్ట్, యాదవ సంఘం నాయకులు రాజా నరేష్ యాదవ్ లకు అఖిల భారత యాదవ మహాసభ ఘన నివాళులర్పించింది. అఖిల భారత యాదవ మహాసభ జోనల్ ఇంచార్జి శేషపాణి యాదవ్, కాటమరాజు పచ్చిక బయళ్ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సి.ఎం.ఆర్ యాదవ్ నేతృత్వంలో సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభలో నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాలలో పనిచేసిన బోయిన సుబ్బారావు యాదవ్ మరణం అఖిల భారత యాదవ మహాసభకు తీరని లోటని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వీరశేఖర్ యాదవ్ పేర్కొంటూ ఘన నివాళులర్పించారు. అదే విధంగా పత్తికొండ వాసి, పత్రికా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వచ్చిన రాజ నరేష్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభలో కీలకమైన వ్యక్తిగా తన బాధ్యతలు నిర్వహిస్తూ గత సంవత్సరం యాక్సిడెంట్ జరిగిన సందర్భంలో అప్పటినుంచి కోలుకోలేక కొన్ని లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ఇటీవల స్ట్రోక్ కు గురి అయ్యి బాధించాలని యాదవ ప్రముఖులు శేషపాణి యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ తరపున ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జోనల్ అధ్యక్షులు




శేష ఫణి యాదవ్ మాట్లాడుతూ వారు పత్రికా రంగానికి సేవలందించడమే కాక యాదవ సంఘానికి కూడా తన వంతు సహకారం ఎప్పుడూ అందిస్తూ మరణించడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి వారి పిల్లలకి అఖిల భారత యాదవ మహాసభ ఎప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ ప్రముఖులు డాక్టర్ గోపాలకృష్ణ యాదవ్,డా. మునిస్వామి యాదవ్, దొడ్డక ఆంజనేయ మూర్తి యాదవ్, వాసు యాదవ్, వీర్ల శ్రీ రామ్ యాదవ్, పల్లా రాజేశ్వరరావు యాదవ్, దత్తాత్రేయ యాదవ్, శివరామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొని దివంగత బోయిన సుబ్బారావు యాదవ్, రాజా నరేష్ యాదవ్ లకు ఘన నివాళులర్పించారు.

# ప్రభుత్వం చిత్రకారులను ప్రోత్సహించాలి

● ప్రముఖ చిత్రకారులు కే నాగేశ్వరరావు



**మచిలీపట్నం,మార్చి 10 (వార్తాప్రభ) :** మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ పదవ వార్షికోత్సవం, చిత్రకళ తపస్వి దామెర్ల రామారావు 128వ జయంతి, మహిళ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సన్ స్టార్ స్కూల్లో ఆర్ట్ వర్క్ షాప్ ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ఆర్ట్ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రసిద్ధులైన ఆర్టిస్టులు పాల్గొన్నారు. మచిలీపట్నం కాస్మోపాలిటన్ క్లబ్ సెక్రటరీ ఇమ్మడి సాయిరాం జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ చిత్రకారులు కిర్లంపూడి కి చెందిన కే నాగేశ్వరరావు ఈ వర్క్ షాప్ ఆర్గనైజర్ మాట్లాడుతూ గోదావరి జిల్లాకు చెందిన దామెర్ల రామారావు 128వ జయంతిని అత్యంత ఘనంగా జరుపుకోవాలని చిత్రకారులందరికీ ఎంతో గర్వకారణమన్నారు. దేశ విదేశాల్లో దామెర్ల రామారావు చిత్రాలు ఎంతో ప్రాచుర్యం చెంది భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశాయని అన్నారు. చిత్రకళ పై ఆదరణ తగ్గుతున్న ఈ రోజుల్లో చిత్ర కళాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. పలువురు ప్రసిద్ధులైన చిత్రకారులతో వివిధ మాధ్యమాల్లో చిత్రకళ దృశ్యాలను విద్యార్థిని విద్యార్థులకు చిత్రకళపై ఆసక్తి కలిగించి చిత్రకారులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసిద్ధులైన చిత్రకారులు చిత్రకళలో ఉన్న మెళుకవలను, చిత్రాలను ఏ విధంగా తీర్చిదిద్దాలని మొదలగు అంశాలపై సోదాహరణగా వివరించి గీసి చూపించారు. పలువురు పెద్దలు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థుల కు చిత్రాలపై అవగాహన కల్పించారు. ఏలూరుకు చెందిన చిత్రకారులు ఎస్ దేవ్, విజయవాడకు చెందిన కె.వి శివకుమార్, దామెర్ల రామారావు, ప్రముఖ చిత్రకారులు కే నాగేశ్వరరావు చిత్రాలను చిత్రీకరించి ఆహుతులను అల్లరించారు. కాగా ఈ కార్యక్రమంలో ప్రసిద్ధులైన చిత్రకారులు ఎం సుబ్రహ్మణ్యేశ్వర రావు, పి చిదంబరేశ్వర రావు, ఎల్ ఎన్ ఎస్ ఎస్ తిరునాగరి, వి అంబికా దేవి, జి దుర్గారావు, బి సూర్యనారాయణ, ఎస్ దేవ్, కె.వ శివకుమార్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రకారులతో పాటు డాక్టర్ ఎం కె వి లక్ష్మీ కుమారి విజయవాడ దూరదర్శన్లో గ్రేడ్ వన్ కెమెరా మాన్ నందం శ్రీనివాసును నిర్వాహకులు పూలమాలలు, దుస్సాలువులతో మెమొంటాలతో ఘనంగా సత్కరించారు. పలువురు విలేకరులు శ్రీనివాసును పూలమాలలు, దుస్సాలువులతో అభినందించారు. మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు పి లలితా మోహన్ వ్యవస్థాపకులు, కార్యదర్శి బి ఎస్ రమేష్ లు చక్కటి ఏర్పాట్లు చేసి అభినందనలు అందుకున్నారు.

# గోల్డ్ మెడల్ విజేత మత్తి అరుణకు ఘన స్వాగతం



**పెడన,మార్చి 10 (వార్తాప్రభ) :** నియోజకవర్గం లోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మాస్టర్స్ అథ్లెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నేషనల్ లెవెల్ లో బెంగళూరు నందు నిర్వహించిన 4ఐ400 మీటర్స్ రన్నింగ్ నందు మొట్టమొదటి స్థానంలో నిలచి గోల్డ్ మెడల్ ను, 4ఐ100 మీటర్స్ నందు సిల్వర్ మెడలను కైవసం చేసుకుని కృష్ణాజిల్లా పేరును జాతీయస్థాయిలో మార్మోగేలా చేసిన మత్తి అరుణ కు పాఠశాల విద్యా కుటుంబం సోమవారం ఘనంగా స్వాగతం పలికింది. విద్యార్థినీ విద్యార్థులకు ఒక చక్కని ఇన్స్పిరేషన్ గా నిలిచిన అరుణ కు విద్యార్థులు పాఠశాల విద్యా కుటుంబ సభ్యులు ఘనంగా ర్యాలీ నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. అరుణ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ వారి నిర్వహించు ఇంటర్నేషనల్ గేమ్స్ ఇండోనేషియా నందు జరుగు పోటీలకు ఎంపిక కాబడినందుకు ప్రధానోపాధ్యాయులు డి వై ఓ గూడూరు గ్రామానికి సంబంధించిన విద్యావేత్తలు ప్రముఖులు అందరూ మత్తి అరుణ కు తమ అభినందనలను ప్రశంసలను అందించారు.

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరించిన ఉప్పాల రాము



**పెడన,మార్చి 10 (వార్తాప్రభ) :** ఈ నెల 12వ తేదీన జరగనున్న యువత పోరు కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు దానికి సంబంధించిన పోస్టర్ ను నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ఉప్పాల రాము ఆవిష్కరించారు. పట్టణంలోని ఎస్ఆర్ది కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాము మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా వైసిపి పోరు సాగిస్తుందని అన్నారు. నిరుద్యోగ భృతి పేరుతో యువతను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. యువత పోరు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజులపాటి అచ్యుతరావు దావు బైరవలింగం గరికపాటి రామానాయుడు తిరుమాని శ్రీనివాస్ మడక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా పనులను పరిశీలించిన చైర్మన్ కృష్ణకుమారి



**నందిగామ,మార్చి 10 (వార్తాప్రభ) :** పురపాలక సంఘ పరిధిలో మంచినీటికి ఎటువంటి సమస్య లేకుండా ఎల్లప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ నగర పరిధిలో త్రాగు నీటికి ఎటువంటి సమస్యలు లేకుండా సకాలంలో త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మండవ కృష్ణకుమారి అధికారులను ఆదేశించారు.వాటర్ ట్యాంకులను, సిబ్బంది పనితీరును, వాటర్ ట్యాంకులు ఏ ఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# కవి సోమన్న "ద్రాక్ష తీగలు" పుస్తకావిష్కరణ




**కర్నూలు,మార్చి 10 (వార్తాప్రభ) :** పెద్దకడబూర్ మండల పరిధిలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంబదహాల్ లో గణితోపాధ్యాయుడు పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న 65వ పుస్తకం "ద్రాక్ష తీగలు" పుస్తకావిష్కరణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చిన్నటేకూరు యస్.యస్.సి-2010ు11 బ్యాచ్,పూర్వ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల ఆత్మీయ కలయిక సందర్భంగా విచ్చేసిన వారితో పాటు గతంలో పని చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ దేవి,విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ , వసంత, కె.డి.జె.బాబు,కళాకారులు, భాషాపాధ్యాయులు డి.కేశవయ్య, అనిత మరియు అతిరథ మహారథుల చేతుల మీద ఘనంగా ఆవిష్కరించారు.పిదప ఈ పుస్తకాన్ని విశ్రాంత పై పర్యవేక్షణ అధికారి పోకూరి చంద్రశేఖర్ కి అంకితమిచ్చారు.అనంతరం జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న,అచిర కాల వ్యవధిలో 65 పుస్తకాలు రచించి,పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని గుర్తించి పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామాంజనేయులు, రాఘవేంద్ర,శుభాన్, ఊశేని,కిరణ్,లాల్ బాషా,ఝాన్సీ లక్ష్మీ, సరిత, సంధ్యారాణి, ఆనంతలక్ష్మి,హరిత మరియు రేణుక మున్నగు వారు పాల్గొన్నారు. కృతికర్త గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత



**నందిగామ,మార్చి 10 (వార్తాప్రభ) :** పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు ప్రతి నెల 9వ తారీఖున గర్భిణీ స్త్రీలకు పమ్సా ప్రోగ్రాం నిర్వహించారు.ఈ ప్రోగ్రాం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆహారం మరియు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంను హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.అంబారు పేట శ్రీ సద్గురు బోదానంద స్వామి చారిటబుల్ ట్రస్టారి సౌజన్యంతో సోమవారం గర్భిణీ స్త్రీలకు భోజనం మరియు పౌష్టికాహారం ఏర్పాటు చేశారు.ప్రతినెలా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమము నచ్చి శ్రీ సద్గురు బోదానంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇకనుంచి ప్రతినెల 9 వ తేదీన పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మరియు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ , సీతారావమ్మ గైనకాలజిస్ట్ మాధవిలత , హెడ్ నర్సు లక్ష్మి కాంతం హాస్పిటల్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాలకు పెద్దపీట

● బీద రవిచంద్ర కు మంత్రి సుభాష్ అభినందనలు



**అమరావతి,మార్చి 10 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఖరారైన బీద రవిచంద్రకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలియజేశారు.ఎస్సీ, బీసీలకు పదవులు కేటాయించడంలో, ప్రాధాన్యత ఇవ్వడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటారన్న మంత్రి సుభాష్.టీడీపీ అంటేనే బీసీ పక్షపాతి అని,ప్రాంతాలు, సామాజిక వర్గాలకు సమ న్యాయం చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లకు బీసీల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎమ్మెల్సీలుగా ఎంపిక అయిన కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర,బీటీ నాయుడులకు కూడా మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కుడుపూడి పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం,మార్చి 10 (వార్తాప్రభ) :** ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావుకు ఆయన కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఆయన అభిమానులు వైసీపీ నాయకుల నడుమ ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు అధ్యక్షులు పిల్లి సుబ్రమణ్యం,నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథరావు,వాసర్ల సుబ్బారావు, చిట్టూరి పెదబాబు, కట్టోజు సన్నయ్య,దాసుదండు మేను రూపేష్ ,గుత్తుల సుబ్రహ్మణ్యం, కుడు పూడి వెంకటేష్,ఆశెట్టి ఆదిబాబు,జంగా అబ్బాయి వేంకన్న,సివి రామన్ స్కూల్ కరస్పాండెంట్ రవణం వేణుగోపాలరావు అడపా శ్రీను, చొల్లంగి రాధాకృష్ణ ,బొక్కా రామకృష్ణ,దూనబోయిన సింహాచలం,గాబ్రియేల్ ఇళ్ల భక్తవత్సలం గుత్తుల ధర్మ,బత్తిన ప్రసాద్,చప్పిడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్,విత్తనాల మూర్తి,పాలూరి వెంకట్, చిక్కం కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభ కు పిఠాపురం తరలిరండి

● పిలుపునిచ్చిన దాసరి సత్యం



**పెడన,మార్చి 10 (వార్తాప్రభ) :** ఈనెల 14వ తేదీన తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ప్రజానీకం పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని జనసేన పార్టీ సెంట్రల్ కమిటీ కో కన్వీనర్ పెడన ఆవిర్భావ సభ మీడియా కమిటీ కోఆర్డినేషన్ సభ్యుడు సభ్యుడు దాసరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు స్థానిక వార్తా ప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగే తొలి సమావేశాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి హోదాలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని మనం గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన చేస్తున్న కృషికి మద్దతుగా భారీ ఎత్తున పిఠాపురం తరలి వెళ్ళవలసిన అవసరం ఉందన్నారు. పెడన నియోజకవర్గం లోని బంటుమిల్లి కృత్తివెన్ను పెడన గూడూరు పెడన పట్టణం నుంచి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దాసరి పిలుపునిచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188